

పరకాల: గాంధీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



దామెర: గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



సంగెం: గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ కళావతి

# గాంధీ బాటలో పయనించాలి

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- పరకాలలోని కాచం వీరయ్య సెంటర్‌కు గాంధీ చౌక్‌గా నామకరణం
- ప్రభుత్వ కార్యాలయాలు, ఆయా సంఘాల ఆధ్వర్యంలో మహాత్ముడి జయంతి వేడుకలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

పరకాల, అక్టోబర్ 2: అహింసా మార్గంతో దేశానికి స్వాతంత్య్రం తెచ్చిన గాంధీ బాటలో నేటి యువత పయనించాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాలలోని అమరధామం, కాచం వీరయ్య సెంటర్‌లో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అహింసా మార్గానికి నిలువెత్తు రూపం మహాత్మా గాంధీ అని అన్నారు. నేటి యువత ఆయన సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని సమాజంలో ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం పట్టణంలోని కాచం రాజవీరయ్య సెంటర్‌కు గాంధీ చౌక్‌గా నామకరణం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనితా రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను, ఏఎంసీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, కౌన్సిలర్లు, బీఆర్ఎ స్ నాయకులు పాల్గొన్నారు.



గీసుగొండ: గంగదేవిపల్లి గ్రామంలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పరకాల మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనితా రామకృష్ణ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణంలోని అమరధామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతిని నిర్వహించారు. అమరవీరుల స్మారక భవనంలో గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ మేరుగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు గాంధీ జీవిత చరిత్రను, దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

**ప్రభుత్వ కార్యాలయాల్లో..**

ఆత్మకూరు: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మార్క సుమలత, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ మల్లయ్య, వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కక్కెర్ల రాధికారాజు, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ అర్షం వరుణ్‌గాంధీ, సర్పంచ్‌లు రంపీస మనోహర్, సావురే కమలారాజేశ్వర్‌రావు, రబియాబీ హుస్సేన్, మచ్చిక యాదగిరి, అర్షం బలరామ్, కోరె లలితా రమేశ్, పంచాయతీ కార్యదర్శులు అనూష, యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు అర్షం మధుకర్, మానగాని సాంబమూర్తి, కాకాని శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

**వరంగల్ 15,16వ డివిజన్లలో..**

గీసుగొండ: మండలంతోపాటు గ్రేటర్ వరంగల్ 15, 16వ డివిజన్ల సోమవారం మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్‌లో ఎంపీడీవో వీరేశం, తహసీల్‌లో తహసీల్దార్ రియాజుద్దీన్, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచులు మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేశారు. బీఆర్ఎస్ మండల యూత్ ఆధ్వర్యంలో గంగదేవిపల్లి గ్రామంలో గాంధీ విగ్రహానికి యూత్ అధ్యక్షుడు శిరిశే శ్రీకాంత్ పూలమాల వేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అనేక మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి ని మనం స్మరించుకోవాలన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు పూండ్రు జైపాల్‌రెడ్డి, మల్లా రెడ్డి, అనిల్, రమ, దౌడు బాబు, డోలి రాధాబాయి, అల్లం బాలిరెడ్డి, నాగదేవత, రాజబోయిన రజిత, ప్రకాశ్, సరోజ, అమ్మి, నాగేశ్వర్‌రావు, వీరాటి కవిత, వాంకుడోత్ రజిత, అశ్విని, జ్యోతి, బీఆర్ఎస్ నాయకులు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

**ఎంపీపీ ఆధ్వర్యంలో..**

దామెర: మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రప టానికి ఎంపీపీ కాగితాల శంకర్ పూలమాలవేసి స్వీట్లను పంచి పెట్టారు. గాంధీకన్న కలలన సాకారం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కల్పన, వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, ఎంపీటీసీలు పోలం కృపాకర్ రెడ్డి, గండు రామకృష్ణ, మండల కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అక్తర్, పీఏసీఎస్ డైరెక్టర్లు గుండా చంద్రమోహన్, దుబాసి అనిల్, ఎంపీడీవో కాసర్ల రవీందర్, మాజీ ఎంపీటీసీ కమలాకర్, మాజీ సర్పంచ్ పాండవుల భిక్షపతి, దామెరుప్పుల శంకర్, దండు రాజు, వేల్పుల ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే దామెర, పులుకుర్తి, ఊరుగొండ తదితర గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

**ఘనంగా బాపూజీ జయంతి**

సంగెం: మండలంలో గాంధీ జయంతి వేడుకలు సో మవా రం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కంద కట్ల కళావతి బాపూజీ చిత్రపటానికి పూలమాల వేశారు. తహసీల్‌లో తహసీల్దార్ రాజ్‌కుమార్, గ్రామ పంచాయతీలో సర్పంచ్ బాబు గాంధీ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, కందకట్ల నరహరి, వైస్‌ఎంపీపీ బుక్క మల్లయ్య, ఎంపీటీసీ మల్లయ్య, సొసైటీ చైర్మన్ కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ పులి వీరస్వామి, కోడూరి సదయ్య, మునుకుంట్ల మోహన్, కోటేశ్వర్, మనోహర్, కుమారస్వామి పాల్గొన్నారు.

**గాంధీచౌక్ వద్ద..**

శాయంపేట: శాయంపేట గాంధీచౌక్ వద్ద ఉన్న మహాత్ముడి విగ్రహానికి బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి నందం, సర్పంచ్ కందకట్ల రవి, ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్, మాజీ సర్పంచ్ వలపదాసు చంద్రమౌళి, శ్రీమ త్స్యగిరి దేవస్థానం చైర్మన్ సామల భిక్షపతి, పార్టీ నాయకులు ధైనంపల్లి పాపయ్య, పరిమళ్ల కుమారస్వామి, కొత్తపల్లి రవి, పొడిశెట్టి గణేశ్, బాసాని వెంకటపతి, కూతాటి రమేశ్, అశోక్, రాజేందర్ పాల్గొన్నారు.



పరకాల: నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత



శాయంపేటలో ఎంపీపీ, బీఆర్ఎస్ నేతలు



ఆత్మకూరు: పూలమాల వేస్తున్న ఎంపీపీ సుమలత

## ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ పరకాల

**మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత**

పరకాల, అక్టోబర్ 2: ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణాన్ని స్వచ్ఛ పరకాలగా తీర్చిద్దాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనితారామకృష్ణ అన్నారు. పట్టణంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పరిసరాలు, పట్టణ పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ తిరునహరి శేషాంజన్ స్వామి, కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, ఒంటేరు సార య్య, పోరండ్ల సంతోష్, అడప రాము, పసుల లావణ్య, రజిని, మార్క ఉమాదేవి, సుజాత, ఏకు రాజు, బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**సబ్ పోస్టాఫీసులో ప్రతిజ్ఞ**

శాయంపేట: సబ్‌పోస్టాఫీసులో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంపై సోమవారం సబ్‌పోస్ట్ మాస్టర్ గంగిశెట్టి జీవన్‌రావు అధ్యక్షతన ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పోస్టాఫీసు ఆవరణలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో ఉద్యో గులు రాజనర్సు, చంద్రమోహన్, రమాదేవి, వివిధ గ్రామాల బీపీఎంలు, ఏబీపీఎంలు ఎల్లేశ్, సాయివర్షిత్, శివ నాగు, అరుణ్ కుమార్, రవళి, లత, కాంబత్తుల ప్రకాశ్ ఉన్నారు.




స్వచ్ఛతా ర్యాలీలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు

## రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన కాంగ్రెస్

- వెలుగులు నింపిన సీఎం కేసీఆర్
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నడికూడ, అక్టోబర్ 2: కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కౌకొండలో రూ. కోటీ 55లక్షలతో నర్సింహులపల్లి(వయా ఒర్రెబాట)కి నూతన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్లుగా పాలించి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిందని, సీఎం కేసీఆర్ 9 ఏళ్లలో వెలుగులు నింపారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లో వారు ఏ పథకాలను అమలు చేస్తున్నారో చెప్పి ప్రజలను ఓట్లు అడగాలని అన్నారు. పక్క రాష్ట్రాల్లో రైతులను పట్టించుకోకపోవడం వల్లనే తెలంగాణకు వచ్చి పంటలను అమ్ముకుంటున్నారని గుర్తు చేశారు. జన ధన్ ఖాతాల్లో ప్రజలకు డబ్బులు వేస్తామని చెప్పి ప్రధాని మోదీ మొండిచెయ్యి చూపించారని అన్నారు. ఎన్నికల ఓట్ల కోసం గ్రామాల్లో తిరిగే ఇతర పార్టీ నాయకులను నిలదీయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే గులాబీ జెండాను ఎగరవేసేలా చేస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మేకల రమేశ్, ఎంపీపీ మచ్చ అనసూర్య, జడ్పీటీసీ కోడెపాక సుమలత, ఏఎంసీ చైర్మన్ తిప్పని హైమావతి సత్యనారాయణ, ఎంపీటీసీ మేకల సతీశ్, పార్టీ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, మాదారం సొసైటీ చైర్మన్ నల్లెల లింగమూర్తి, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పేదలకు అండగా సీఎం కేసీఆర్**

పరకాల: రాష్ట్రంలోని పేద వర్గాలకు సీఎం కేసీఆర్ పలు సంక్షేమ పథకాలతో అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. నియోజకవ ర్గంలోని గీసుకొండ, ఖిలా వరంగల్ మండలాలకు చెందిన 29 మంది లబ్ధిదారులకు హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు.



నడికూడ: బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి